క్లుప్తంగా

14వ వార్డులో ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్ దిల్షాద్ పర్వీన్

కదిరి టౌన్: కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సతీమణి బీఎస్ దిల్షాద్ పర్వీన్ ఆధ్వర్యంలో ఆదివారం 14వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి మక్బూల్ అహ్మద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సలర్లు సహదున్నీషా, షేక్ సల్మా, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల ఫర్హానా తదితరులు పాల్గొన్నారు.

బసప్పగారిపల్లిలో టీడీపీ ఖాళీ

• పలు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

ఓడీచెరువు: బసప్పగారిపల్లిలో టీడీపీ ఖాళీ అయింది. గ్రామానికి చెందిన టీడీపీ కుటుంబాలు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమక్షంలో శనివారం వైఎస్రాసీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన రామాంజులు, గంగాద్రి, ఊరప్ప, గంగరాజు, రామరాజు, రత్నమ్మ, నందిని, అంజనమ్మ, అశ్విని, చిన్నరామాంజులు, ఈశ్వరమ్మ, వెంకటమ్మ, రాజమ్మ, శిరిష, ఉత్తప్ప, నవీన్, రమణ, మంజుల,గంగరాజు, అంజనమ్మ, వేమనారి, నారాయణమ్మ, ఎల్లప్ప, రెడ్డమ్మ, అంజి, చంద్ర,ఉపేంద్ర, నరేంద్ర, వెంకటరమణ, రాజేశ్వరి, సోమశేఖర్, కిష్టప్ప, వెంకటలక్ష్మి, అంజి, సాంబ, వెంకటయ్య, శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ దామోదర్ రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి , కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ళ క్రిష్టా రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఆనంద్ రెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మధుసూదన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండెల్లో జగనన్న పదిలం



కోవెలగుట్టపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

పుట్టపర్తి రూరల్: జనం గెండెల్లో జగనన్న పదిలంగా ఉన్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కోవెలగుట్టపల్లి, రాయలవారి పల్లి గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దాడులు చేసి జగనన్నను జనం మది నుంచి ఎవరూ దూరం చేయలేరన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి టీడీపీ కూటమి తగిన బుద్ధ చెప్పాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నల్లమాడ: ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి విజయం కోసం ఆయన తరఫున బీసీ నాయకులు ఆదివారం నల్లమాడ, పెమనకుంటపల్లి, చెరువువాండ్లపల్లి, సీ.కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పుట్టపర్తి ఎమ్మెల్యేగా దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని, హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని వారు కోరారు. బీసీ నాయకులు కురుమాలకు చెందిన రెడ్డెప్ప, రవిప్రకాష్, శంకర, దొన్నికోట మాజీ సర్పంచ్ ఆదినారాయణ, ఎం. రామక్రిష్ణ, లక్ష్మినర్సు, ఈశ్వరయ్య, బొట్టు స్వామి, ఓడీ చెరువు మండలం జీకే పల్లికి చెందిన టీ.చలపతి, కంచర్ల చంద్రశేఖర్, తుమ్మల నాగరాజు, ఆదెప్ప, సద్దపల్లి రామిరెడ్డి, రంగరామిశెట్టి పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి అంబేడ్కర్



అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు

ధర్మవరం: పేద ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ అంబేడ్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా పని చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు బడన్నపల్లి నర్సింహులు, చౌడప్ప, దేవరకొండ రమేష్, అజంతా క్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కళాజ్యోతి సర్కిల్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేడ్కర్ ముందుచూపుతోనే బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు గరుడంపల్లి నారాయణస్వామి, ముట్టహరి, అంజి, రామాంజనేయులు, కృష్ణ పాల్గొన్నారు.

సీఎంపై హత్యాయత్నం కూటమి కుట్రే

- ఇది పక్కా పథకం ప్రకారం చేసిన దాడి
- జగన్‌ను చూస్తే రాజకీయ ప్రత్యర్థులకు వణుకు
- చంద్రబాబుకు ఓటు ద్వారానే ప్రజల సమాధానం
- కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

కదిరి: 'మేమంతా సిద్ధం' పేరుతో చేపట్టిన బస్సు యాత్రలో ఉన్న సీఎం జగన్‌పై ఒక ఆగంతకుడు హత్యాయత్నానికి తెగబడ్డాడు. జగన్‌పై ఉన్న ప్రజాభిమానంలో తామెక్కడ కొట్టుకుపోతామో అనే భయంతో టీడీపీ కూటమి ఈ దాడి చేయించినట్లు తెలుస్తోంది. ఇది పిరికి పందల చర్య' అని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్.మక్బూల్ అహ్మద్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయ ప్రత్యర్థులకు జగన్‌ను చూస్తే వెన్నులో వణుకు పుడుతుందని, అందుకే ఇలా జగన్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు ప్రజల సమక్షంలో అందరూ చూస్తుండగానే ఈ దాడి జరిగితే.. దాన్ని కూడా ఎల్లో మీడియాతో పాటు టీడీపీ నాయకులు ఇది నటన అంటూ మూర్ఖంగా మాట్లాడటం వారి నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు.

దాడి వెనుక పెద్ద కుట్రే దాగి ఉంది

సీఎం జగన్‌పై జరిగిన దాడి వెనుక పెద్ద కుట్రే దాగి ఉందని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ ఎలక్షన్ ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, బీసీ విభాగం రాష్ట్ర నాయకులు బత్తల హరిప్రసాద్, బత్తల వెంకటరమణ, జిల్లా అధికార ప్రతినిధి వేమల ఫయాజ్ ఆరోపించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా సాదిక్, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిపై దాడి హేయం

తలుపుల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో రాయితో దాడి చేయడం హేయమైన చర్య అని స్థానిక మూడురోడ్ల కూడలిలో ఆదివారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫీనాయక్,సంయుక్త కార్యదర్శి కుర్లిశివారెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకేబాబు, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ టోపీ రమణ, సర్పంచ్‌లు కొండారెడ్డి, దివాన్‌వలి, శీనానాయక్, అగ్రి బోర్డు చైర్మన్ చెన్నక్రిష్టారెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, ఉత్తారెడ్డి, శివారెడ్డి, వెంకటపతినాయుడు పాల్గొన్నారు.

బికొత్తపల్లిలో: ముఖ్యమంత్రిపై దాడి నిరసనగా బి కొత్తపల్లిలోని వైఎస్సార్ విగ్రహం ముందు వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు సురేంద్రారెడ్డి,మాజీ ఎంపీపీ రామిరెడ్డి, ఉపసర్పంచ్ రాజారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, బీసీసెల్ రాజు, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే సీఎంపై దాడి

నల్లచెరువు: వచ్చే ఎన్నికల్లో ఓడిపోతున్నామనే భయంతోనే టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పై దాడులకు పాల్పడుతున్నారని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. కార్యక్రమంలో నాయకులు బసిరెడ్డి విశ్వనాథర్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, పార్టీ మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచులు పంచరత్నమ్మ, యూసుఫ్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, మైనార్టీ విభాగం కార్యదర్శి నజీర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, బీసీ సెల్ కార్యదర్శి లక్ష్మీపతి యాదవ్, సీనియర్ నాయకుడు కళ్లిపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

హత్యాయత్నం దుర్మార్గం..

ఎన్‌పీకుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడిని ఖండిస్తూ ఆదివారం పార్టీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, షామీర్‌బాషా, తిరుమలనాయుడు, నారాయణస్వామి, ఉపసర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రాఘవయ్య, మండల మాజీ కన్వీనర్ బాబాఫక్రుద్దీన్, వాటర్‌షెడ్ చైర్మన్లు ఓబుళరెడ్డి, క్రిష్టారెడ్డి, బీసీసెల్ కన్వీనర్ ఆదెప్ప నాయుడు, గ్రామ కన్వీనర్లు అస్లం, వెంకటేశ్వర్లు, నాయకులు ఆంజనేరెడ్డి, రంగారెడ్డి, మాధవరెడ్డి, కిష్ట, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డిపై టీడీపీ అల్లరిమూకలు రాళ్లతో దాడి చేయడం పిరికిపంద చర్య అని వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎన్నికల కమిషన్, పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.

సీఎం వైఎస్ జగన్‌పై దాడి ప్రతిపక్షాల కుట్రే

నల్లమాడ: నల్లమాడలో మండల కన్వీనర్ కే.సూర్యనారాయణ ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించారు. ముందుగా బస్టాండ్ కూడలి వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అక్కడి నుంచి ర్యాలీగా వైఎస్సార్ కూడలికి చేరుకొని అక్కడా రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. చంద్రబాబు డౌన్ డౌన్, హత్యా రాజకీయాలు నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మండల కన్వీనర్ సూర్యనారాయణతో పాటు మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఆసాది గంగిశెట్టి, సర్పంచ్‌లు కుళ్లాయప్ప, బొజ్జేనాయక్, లింగమూర్తి, నాగరాజునాయుడు, నాయకులు దుద్దుకుంట వెంకటరెడ్డి, అరవిందరెడ్డి, ఓబిరెడ్డి, బీసీ విభాగం మండల అధ్యక్షులు రవిప్రకాష్, మైనార్టీ విభాగం అధ్యక్షులు బాబావలీ, ఎస్సీ సెల్ నాయకులు ఆసాది ఆదినారాయణ, యర్ర సూరి, చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డెప్ప, రామక్రిష్టారెడ్డి, తిరుపాల్‌రెడ్డి, దాదిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, చంద్రహాసరెడ్డి, ముక్తాపురం సురేంద్రరెడ్డి, ఉత్తప్ప, సచివాలయ కన్వీనర్లు షరీఫ్, షంషీర్, దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి, రఫీ, రామప్ప పాల్గొన్నారు.

సీఎంపై దాడి బాబు కుట్రే..

కొత్తచెరువు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై జరిగిన దాడి ముమ్మాటికి చంద్రబాబు కుట్రలో భాగమని వైఎస్సార్‌సీపీ ఆరోపించారు. మండల కన్వీనర్ నారేపల్లి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వైఎస్సార్ కూడలి వద్ద చంద్రబాబు డౌన్‌డౌన్ అంటు నినాదాలు చేశారు.

ఓడీచెరువు: సీఎం వైఎస్ జగన్‌పై రాళ్ల దాడిని నిరసిస్తూ ఆదివారం బస్టాండు వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం దుండులను పట్టుకుని శిక్షించాలని కోరుతూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, ఎంపీపీ పర్వీన్ భాను, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మీరెడ్డి , కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ళ క్రిష్టా రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్ రెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ హరినాథరెడ్డి , సర్పంచులు గోవిందు, జగన్ మోహన్ చౌదరి, పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి హేయం

తాడిమర్రి: సీఎం జగన్‌పై రాళ్లతో దాడి చేయడం పిరికి పంద చర్యని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం తాడిమర్రిలో వారు విలేకరులతో మాట్లాడారు. జగన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థ, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్ రెడ్డి, నాయకులు బండారు పెద్దఓబిలేసు, తాడిమర్రి రమణారెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, సల్లాపురం బాలరమణారెడ్డి, మారక శివారెడ్డి పాల్గొన్నారు.

దుండగులను శిక్షించాలి

రామగిరి: సీఎం జగన్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని ఎంపీపీ మీనుగ నాగరాజు, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కర్రాహనుమంతరెడ్డి అన్నారు. జెండాలు ఎన్ని జతకట్టినా వైఎస్సార్‌సీపీదే విజయమన్నారు. సర్పంచులు రాజేష్, నరేంద్ర, చెన్న కేశవరెడ్డి, రామ్మూర్తి, సిద్ధన్న, ఓబిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు.

నిందితులను అరెస్ట్ చేయాలి

బత్తలపల్లి: సీఎం జగన్‌పై రాళ్లతో దాడి చేసిన దుండగులను శిక్షించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్‌ఐ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. సీఎం జగన్‌కు భద్రత పెంచి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, సర్పంచులు చెడిపోతుల గోపాల్, అక్కిం దామోదర్, ఉప సర్పంచు బీదాల ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు వేల్పుమడుగు నరేంద్రరెడ్డి, బండి నాగభూషణ పాల్గొన్నారు.

జగన్‌పై దాడి పిరికిపందల చర్య

ధర్మవరం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి పిరికిపందల చర్య అని ఆంధ్రప్రదేశ్ రెడ్డి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామాటం శేషాద్రిరెడ్డి తెలిపారు. దాడి చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

దాడి హేయమైన చర్య

తనకల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని పార్టీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. భక్తవత్సలరెడ్డి, సంజీవరెడ్డి దేశాయ్, మల్లికార్జున, రామ్‌దేశాయ్, అశోక్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాల్‌రెడ్డి నిజాం, రెడ్డిపీరా పాల్గొన్నారు.

దాడిని ఖండిస్తున్నాం..

చెన్నేకొత్తపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రజాక్షేత్రంలో వైఎస్ జగన్‌ను ఎదుర్కోలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.గోవిందరెడ్డి, ఎంపీపీ అంజలి, నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, నరసింహులు, నారాయణస్వామి, చెన్నారెడ్డి, సిద్దప్ప, గోపాల్‌రెడ్డి, ఎర్రిస్వామి, సత్యం, ప్రసాద్, కో-ఆప్షన్ మెంబర్ షామీర్ బాషా, నబీరసూల్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బత్తలపల్లి: జగనన్నకు రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు జగనన్నపై హత్యాయత్నానికి పాల్పడ్డారని ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. జెడ్పీటీసీ కోటి సుధ, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కమతం ఈశ్వరయ్య, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్‌కుమార్, బండి వీరనారప్ప, రాజవీరారెడ్డి, ఉపేంద్రరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌పీకుంటలో నిరసన ర్యాలీ చేస్తున్న నాయకులు



నల్లమాడలో..



ఓడీచెరువులో ధర్నా చేస్తున్న నాయకులు

జనాదరణ చూసి ఓర్వలేకనే కుట్రలు

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే టీడీపీ ఆధ్వర్యంలో విజయవాడలో రాళ్లదాడి జరిగిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగనన్న సిద్ధం బస్సుయాత్రలో ఆగంతకుడు దాడి చేయడం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ తరహా దాడులు టీడీపీకి కొత్తేమి కాదన్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, నారా లోకేష్ సైతం ఎక్కువ కేసులు ఉన్న వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామని రెచ్చగొట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. అదృష్టం బాగుండి జగన్ కనుబొమ్మపైన గాయమైందని.. అదే కంటికో లేదా ఇతర భాగంలో తగిలి ఉంటే ప్రాణపాయం జరిగేదన్నారు. గతంలో వైజాగ్‌లో ఆగంతకుడితో కోడికత్తితో దాడి చేసి జగనన్నను మట్టుబెట్టాలని చూడటం కూడా చంద్రబాబు కుట్రలో భాగమేనన్నారు. ఇలాంటి దాడులకు జగనన్న భయపడరన్నారు. ఎన్ని కుట్రలు చేసిన ప్రజల దీవెనలతో మళ్లీ సీఎంగా రెట్టింపు సేవలను ప్రజలకు అందిస్తారన్నారు. దాడి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పెద్దకోట్ల చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

•ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్



రాందాస్ నాయక్ తండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్ మక్బూల్ తదితరులు

కదిరి అర్బన్: 'ఒక్క అవకాశం ఇవ్వండి.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతా. ప్రజలను కుటుంబ సభ్యులా చూసుకుంటాను' అని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. ఆదివారం మండలంలోని యర్రదొడ్డి పంచాయతీలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కదిరి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషాతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మెహన్‌రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి, వారి గుండెల్లో నిలిచిపోయారన్నారు. జగన్‌కు ఉన్న జనాదరణ ఓర్వలేక, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పచ్చగూండాలతో రాళ్ల దాడి చేయిస్తున్నారన్నారు. ఈ పిరికిపంద చర్యలకు మే 13న ఓటుతో ప్రజలు చంద్రబాబుకు బుద్ధి చెబుతారన్నారు. మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి మరిన్ని సంక్షేమ పథకాలు సాధించుకుందామన్నారు. వేసవి కావడంతోతమకు తాగునీటి సమస్య ఉందని మీటేనాయక్ తండావాసులు మగ్బూల్ అహ్మద్ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ తోట లక్ష్మి, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ప్రకాష్, నాయకులు మణింకఠనాయక్, ప్రభాకర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు జిల్లా మెంబర్ సుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆనంద్‌నాయక్, ఎస్టీసెల్ నాయకులు క్రిష్టానాయక్, కో ఆప్షన్ అల్లాబకష్, మస్తాన్‌వలీ, హైదర్, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పెద్దెత్తున్న పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

కదిరిటౌన్: కదిరి మున్సిపల్ పరిధిలోని 15వ వార్డుకు చెందిన ఇలాహీ ఆధ్వర్యంలో సుమారు 20 కుటుంబాలు టీడీపీ ని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. ఆదివారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నసీఫ్‌బాషా, మహమ్మద్, జబీర్, అల్తాఫ్, అబిద్, ఇమ్రాన్, మహబూబ్‌బాషా, సయ్యద్, పఠాన్ హబీబ్, షామీర్ తదితరులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కదిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలు, విధివిధానాలకు ఆకర్షితులమై పార్టీలోకి చేరామన్నారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుంటామని, కదిరి ఎమ్మెల్యేగా బీఎస్ మక్బూల్‌అహ్మద్ ను అఖండ మెజారిటీతో గెలిపించుకోవడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్, సీఈసీ సభ్యుడు పూలశ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి షాకీర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తల వెంకటరమణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ప్రచార పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్యా, ఉపాధి రంగాలలో చేపట్టిన సంస్కరణలు, అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైస్సార్‌సీపీ నాయకుడు పెద్దకోట్ల చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ వింగ్ సభ్యులతో సమావేశం జరిగింది. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ..అమ్మ ఒడి పథకం ద్వారా ఆర్థిక చేయూత, నాడు-నేడు ద్వారా విద్యా సంస్థలను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేయడం, జగనన్న విద్యా, వసతి దీవెనల ద్వారా ఉన్నత చదువులకు సాయం అందించిన విషయాలను సమగ్రంగా వివరించారు. జగనన్న విద్యారంగంలో ప్రవేశపెట్టిన సంస్కరణల ఫలితంగా దేశంలో ఏపీ రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. సచివాలయాల ద్వారా 1.20 లక్షల ఉద్యోగాలను యువతకు అందించారన్నారు. ఈ పారదర్శకమైన సచివాలయ వ్యవస్థ ద్వారా నియోజకవర్గంలో 94 శాతం మంది పేద ప్రజలకు రూ.3,200 కోట్లు నిధులను డీబీటీ ద్వారా నేరుగా ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. అంతేకాక ఈ 5 ఏళ్లలో నియోజకవర్గ వ్యాప్తంగా రూ.5 వేల కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లుగా జగనన్న పాలన అందించారన్నారు. దురదృష్టమేమిటంటే ఎల్లో మీడియా రాష్ట్రంలో ఉంటూ అసత్యాలు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఐటీ వింగ్ సభ్యులు నరేందర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, వంశీధర్‌రెడ్డి, ప్రకాష్, అశోక్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, బాబు, నాగమోహన్‌రెడ్డి, జంబులూరి జనార్దన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుట్రలెన్ని చేసినా అంతిమ విజయం జగన్‌దే



కేశాపురం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

• ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

కొత్తచెరువు: ప్రతిపక్ష నేత చంద్రబాబు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఎన్నికలలో అంతిమ విజయం సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాపురం, కేశాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ గడిచిన ఐదేళ్లలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రూ.4 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు లబ్ధిచేకూరిందన్నారు. ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు.

సీఎం జగన్‌పై దాడి పిరికి పంద చర్య

సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి బస్సుయాత్ర ద్వారా వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేక చంద్రబాబు నీచ రాజకీయాలకు తెరలేపి దాడి చేయించడం పిరికి పంద చర్య అని ఎమ్మెల్యే మండిపడ్డారు. చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలని, అందుకే ఎలాగైన గెలవాలని రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. జగన్‌పై దాడిని ఖండిస్తూ నిందుతులను పోలీసులు వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. పల్లె రఘునాథరెడ్డి నియోజకవర్గానికి ఇల్లరికపు అల్లుడు అని ఎద్దేవా చేశారు. మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, పరిశీలకుడు ఆవుటల రమణారెడ్డి, ఎంపీపీ భర్త రెడెప్పరెడ్డి, జెడ్పీటీసీ గంగాదేవి శంకర్, మాజీ జెడ్పీటీసీ మహలక్ష్మీ, సర్పంచ్ నరేంద్రరెడ్డి, నాయకులు అంగడి సోమశేఖర్‌రెడ్డి, దాల్‌మిల్ సూరి, షాన్‌షేట్, సచివాలయ కన్వీనర్ రాధరెడ్డి, పెద్దారెడ్డి డీలర్ మాబు, తిప్పారెడ్డి, వాల్మీకి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

గాండ్లపెంట: మలమీదపల్లి పంచాయతీ లోని సామచేనుబైలు, బనాన్‌చెరవుపల్లి, కోటూరు, మలమీదపల్లి, అరమడకవారిపల్లి, కరణంవారిపల్లి, దళితవాడ, రెడ్డివారిపల్లి,దేవలచెరువుపల్లి గ్రామాల్లో ఆదివారం పార్టీ మండల ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, బీఎస్ అఖిల్‌అహ్మద్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కదిరి ఎమ్మెల్యేగా బీఎస్ మక్బూల్‌అహ్మద్, హిందూపురం ఎంపీగా శాంతమ్మను గెలిపించాలన్నారు. ఎంపీపీ జగన్మోహన్, మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, జెడ్పీ మాజీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు జక్కల నరసింహగౌడ్, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, సర్పంచ్ రవీంద్రానాయక్, మైనార్టీ కన్వీనర్ బహువుద్దీన్, ఆర్బీకే అధ్యక్షుడు శంకర్‌నాయుడు,రైతు సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ భారతి పాల్గొన్నారు.

'వ్యవసాయంపై బాలకృష్ణకు అవగాహన లేదు'

పుట్టపర్తి: హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేదని జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి విమర్శించారు. బాలకృష్ణ కొత్తచెరువులో ఎన్నికల ప్రచారంలో భాగంగా వ్యవసాయంపై అవగాహన లేకుండా మాట్లాడారన్నారు. కలెక్టరేట్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో అనేక సమావేశాలు నిర్వహించామని, ఒక సమావేశానికి ఆయన హాజరుకాలేదని అలాంటి వ్యక్తి వ్యవసాయంపై తప్పుడు మాటలు మాట్లాడటం దారుణమన్నారు. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు, 50 శాతం సబ్సిడీతో 418 రైతు భరోసా కేంద్రాల్లో 418 ట్రాక్టర్లు అందించామన్నారు. ఏటా క్రమం తప్పకుండా ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమాతో పాటు రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.13,500 అందించామని గుర్తు చేశారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి



అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ



కదిరిలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాల్లో ఆదివారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పూల మాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షినెట్‌వర్క్‌: